# అద్వైతం

**అడల్ట్స్ ఓన్లీ!**


విజయవాడ మీ అందరికీ ఒక వూరు మాత్రమే. నాకైతే అదో స్మృతి-వేదన రగిలించే ఓ జ్ఞాపకం.

దివ్య! గుండెల్ని తొల్చుకుంటూ తను వెళ్ళిపోయి ఎన్నేళ్ళయిందీ! పదేళ్లు-పదియుగాల్లా-

ఇన్నేళ్ళ తర్వాత ఆఫీసు పనిమీద విజయవాడ ప్రయాణం-రైలు కుదుపులు జ్ఞాపకాల్ని కదుపుతున్నాయి తప్ప జోకొట్టలేకపోతున్నాయి.

రాత్రంతా జాగారం-ఉదయం రైలు దిగే టయానికి కళ్ళు చింతనిప్పుల్లా మండుతున్నాయి.

హోటల్ రూంలో దిగి -షవర్‌లో వేడినీళ్ళతో స్నానం చేశాక శరీరం కొద్దిగా తేలిక పడినట్లనిపించింది.



''ఇంత తేలిగ్గా ఉంటావేం? బలంగా గాలివీస్తే కొట్టుకునిపోయేట్టు'' సన్నగా, లతలా ఉన్న దివ్య వైపు చూస్తూ అన్నాను. మామూలు లత కాదు-స్వర్ణలత.

''అలా కొట్టుకునిపోకూడదనేగా చెట్టంత మగవాణ్ణి నిన్ను పెనవేసుకుందీ!'' సమ్మోహనంగా నవ్వుతూ దివ్య.

''ఆడపిల్లలు నాజూగ్గానే ఉండాలనుకో-అయినా మరీ ఇంత సన్నగానా! పాపాయ్ ద సెయిలర్ కార్టూన్లో ఆలివ్‌లా''

''సరే-రేపట్నుంచి ఐస్‌క్రీములు, కేకులు, బాదంపిస్తాలు లాగించేస్తాను. అప్పుడు బోండాంలా ఉబ్బిపోయి-పొరపాట్న నువ్వు నాకింద పడ్డావనుకో...అప్పచ్చయిపోతావ్.''

''అమ్మో! దయచేసి అంత లావు మాత్రం కాకు'' చేతులు జోడించిన నన్ను చూసి కొంటెగా నవ్వుతూ దివ్య.

తల విదిలించాను. ఏది చూసినా, ఏది విన్నా, ఏం చేస్తున్నా ఆమె ఆలోచనలే...

అయినా పరాయి స్త్రీ గురించి ఇలా ఆలోచించడం తప్పు కదూ. దివ్య పరాయి స్త్రీనా?

మరొకరి భార్య పరాయిదే కదా..దివ్య నాకు పరాయిదన్న ఆలోచనే మనసు తట్టుకోలేకపోతోంది. దివ్య నా గుండెల్లో అనవరతం వెలిగే దివ్వె-ఈ మధురస్మృతి నా శ్వాసలా-జీవంలా నన్ను బ్రతికిస్తోంది.

ఆడది ఒక్కసారే ప్రేమిస్తుందంటారు. నిజమో కాదో నాకు తెలియదు కానీ మగవాడు మాత్రం ఒక్కసారే ప్రేమిస్తాడని నమ్మకంగా చెప్పగలను. ఒకరికంటే ఎక్కువమందిని కామిస్తాడేమో కానీ ప్రేమ మాత్రం ఖచ్చితంగా ఒక్కరితోనే.

దివ్యను నేనెపుడైనా కామించానా? లేదు..ఉస్మానియా యూనివర్సిటీలో మేం కల్సి చదువుకున్న రెండేళ్ళలో నాకటువంటి ఆలోచనే రాలేదు. శరీరాన్ని ప్రేమిస్తామా...మనసునే కదూ...

టిఫిన్ తిని ఆఫీస్ పని మీద బయటపడ్డాను.

రిక్షా మాట్లాడుకుని ఇన్‌కంటాక్స్ ఆఫీసుకు బయల్దేరాను. ఉదయం పది గంటలు. రోడ్డు రద్దీగా ఉంది. నా కళ్ళు అనాయాసంగానే బిజీగా వెతుకున్నాయి. ఎదురొచ్చే ప్రతి స్త్రీ మొహమూ ఆత్రంగా, ఆశగా చూస్తున్నాయి. దివ్య కనిపిస్తుందన్న ఆశ.

దివ్యను ఒక్కసారి చూడాలన్న కోరిక. తనకు పెళ్ళయి పదేళ్ళయింది. అంటే దివ్యకిపుడు ముప్పయి నాలుగేళ్ళు ఉంటాయి. ఎంతమంది పిల్లలో..ఎలా ఉందో..కొద్దిగానైనా లావెక్కిందో లేదో..



పెళ్ళి ఇంకో వారం ఉందనగా అడ్రస్ ఇవ్వటానికొచ్చింది దివ్య. నేనే బిగ్‌పూల్‌లా, ''విధి వైపరీత్యమో-నా దురదృష్టమో-మనం ఒకరికి ఒకరం కాకుండాపోతున్నాం దివ్యా. నీవెక్కడ ఉన్నా సుఖంగా, సంతోషంగా ఉండాలని కోరుకుంటాను. నా నీడ కూడా నీమీద పడకూడదు. నా జ్ఞాపకాలు నీ జీవిత మాధుర్యాన్ని హరించకూడదు. అందుకే నీ అడ్రసు నాకు అవసరం లేదు'' అన్నాను.

ఇప్పుడాలోచిస్తే అదంతా- ఆలోచన మృగ్యమైన ఆవేశం అన్పిస్తుంది. అంతా అర్థంలేని ఆదర్శం-ట్రాష్...ఓ మంచి స్నేహితుడిలా, హితైషిలా కల్సుకోవచ్చుకదా..వుహు...ఆమె భర్త ఎలాంటివాడో తెలియకుండా అలా కల్సుకోవడం ఆత్మహత్యాసదృశ్యమే. అతను అనుమానస్తుడైతే..అమ్మో! నా

దివ్యను హింసించడూ-ఆమె బాధపడటం నేను వూహించనైనా లేను. ఆమె హృదయం గాయపడటం నేను సహించలేను.

ఇంత పెద్ద పట్టణంలో దివ్య ఎక్కడ ఉందని వెతకనూ? యం.ఏ చేసింది కదా. ఎక్కడైనా లెక్చరర్‌గా పనిచేస్తుందేమో...

ఎదురుగా వెళ్తున్న రిక్షాలో ముప్పయేళ్ళ స్త్రీ...ఆలోచనల్లో సరిగ్గా గమనించలేదు కానీ దివ్యలానే ఉంది. అదే హెయిర్‌స్టయిల్. లేత తమలపాకుల్లాంటి చెంపలు..వైలెట్ కలర్ చీర..ఆ రంగంటే దివ్యకు ఎంతిష్టమో..తన బర్త్‌డే నాడు యాధృచ్ఛికంగా ఆ రంగు చీర సెలక్ట్ చేశాను.

"అవునూ-నాకీరంగు ఇష్టమని నీకెలా తెలుసు" చీరని మురిపెంగా చూస్తూ అడిగింది.

"నాకు తెలియదు. ఈ చీర నువ్వు కట్టుకుంటే బావుంటుందనిపించింది. కొన్నాను."

"పర్లేదు. మొగుడి పోస్టుకి అర్హమైన అరవై మార్కుల్లో ఇరవై కొట్టేశావ్" అంది.

"అరవై వస్తే చాలా దివ్యా-డిస్టింక్షన్లూ, నూటికి నూర్లూ అవసరం లేదా" అన్నాను ఆశగా.

నేను యావరేజ్ స్టూడెంట్‌నన్న విషయం నాకు బాగా తెల్సు.

"నూటికి నూరు తెచ్చుకునే పుణ్యపురుషులు ఉంటారంటావా..నాకంత అత్యాశలేదు బాబూ..అయినా నువ్వు బుద్ధావతారం కదా. నీకు అరవైదాటి వస్తాయన్న నమ్మకం నాకులేదు. కానీ నీవంటే ప్రేమ ఉంది కదా..అందుకే పాస్ మార్కుల్ని అరవైకి కుదించాలే ఉదారంగా" అంది మిస్టీరియస్‌గా నవ్వుతూ.

## సలీం

రిక్షాని వెనక్కి తిప్పించి స్పీడ్‌గా పోనివ్వమన్నాను. వైలెట్ కలర్ చీరావిడ కూచున్న రిక్షాని ఓవర్‌టేక్ చేసి ముందుకెళ్ళాక వెనక్కి తిరిగి ఆమెను చూశాను. అలా చూసే క్షణానికి ముందు ఎంతటి ఆశ...తనే దివ్య అయితే ఎంత బావుంటుంది! అని. తీరా చూశాక ఎంతటి నిరాశ..ప్చ్..ఆమె దివ్య కాదు. కొన్ని పోలికలున్నాయి. అంతే.

మరలా రిక్షాని వెనక్కి తిప్పించి ఆలోచనల్లో మునిగిపోయాను. ఆఫీసు ఇంకో ఫర్లాంగు దూరం ఉందనగా కైనెటిక్ హోండా మీద వెళ్తున్న స్త్రీ దివ్యలా అన్పించింది. దివ్యలా ఏమిటి దివ్యనే అయి ఉంటుంది. ఆమె నావైపు చూసిన చూపు-వెన్నెల కురిసినట్లు..ఆకాశంలో హరివిల్లు విరిసినట్లు..అమృతం ఒలికినట్లు..అలా చూడటం దివ్యకే చాతవును. కొద్దిగా జట్టు పల్చబడినట్లుంది. అంతే..డెలివరీలు ఎక్కువైనా జుట్టు పల్చబడ్తుందట. ఆమె మొగుడు ఎంతమంది పిల్లల్ని కావాలన్నాడో? అరడజనా..మనిషనుకు

## A జోక్స్

### నన్నే మరి

"నిన్న రాత్రి మీ ప్రక్కింటి అమ్మాయి వాళ్ల డాబా మీదెవర్నో ముద్దెట్టుకుంటే అది చూసిన మీ ఆవిడ అసూయతో రగిలిపోయిందంటున్నావేంటి?" అడిగాడు ఆనంద్.

"ప్రక్కింటి అమ్మాయిని ముద్దెట్టుకుంది నేనే మరి" చెప్పాడు గోపి.

★★★

### సిగ్గు

"సరిగ్గా మీ శోభనం ముహూర్తానికి కరెంటు ఆగిపోయిందంటున్నావు. అప్పుడేం చేశావు?"

"వెంటనే కరెంటాఫీసుకు ఫోన్ చేసి తెల్లవార్లూ కరెంటివ్వకుండా వుంటే డబ్బిస్తానన్నాను"


"ఎందుకని?"

"నాకు సిగ్గెక్కువగా మరి"

-తమ్మిశెట్టి భుజంగరావు(పాలకొల్లు)

★★★

## కొండగుహలో హోటల్!



మహారాష్ట్రలోని సతారా జిల్లాలోని పంచగని వినోద పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది! వారాంతపు సెలవులను ఆహ్లాదకరంగా గడపడానికి ఎందరో ఆ చల్లటి ప్రదేశానికి వెళ్తూవుంటారు.

పంచగనికి పర్యాటకులందరూ తప్పనిసరిగా వెళ్ళే ప్రదేశం మరొకటి వుంది. అదే కొండ గుహలో హోటల్ ! అవును. సరిగ్గా ఓ కొండ గుహలోనే వుందా హోటల్! 68 సంవత్సరాల గోవింద్ బోడస్ రూపకల్పన చేసిన రెస్టారెంట్ అది! గోవింద్ ఒక మాజీ నావికాదళ ఉద్యోగి. గుబురుగా వున్న తెల్లటి సన్నటి వెండి తీగెలను తలపించే అందమైన గడ్డంతో తలకో పాగా, గంభీరవదనంతో వుంటాడతను. ఆ హోటల్లో ఉన్న టేబుల్స్ అన్నీ పుట్టగొడుగుల ఆకారంలో అందంగా, ఆకర్షణీయంగా వుంటాయి! వాటి ముందున్న రాతి కుర్చీల్ని సుందరంగా చెక్కి తీర్చిదిద్దారు.

ఓ అందమైన పువ్వులతోట నవ్వులను విరజిమ్ముతూ వుండగా, ఆ పూల అందాలను ప్రతిఫలింప చేస్తూ ఓ తటాకం అక్కడ నిశ్శబ్దంగా పరుచుకొని, విచ్చేసే వారందరి శరీరాలకు చల్లదనాన్నీ, చందనచర్చలా అందజేస్తుంటుంది.

"నేనీ కొండ గుహను 70వ సంవత్సరంలో కనిపెట్టాను. అప్పుడు దీనిచుట్టూ దట్టంగా లతలూ, చెట్లూ, బ్రహ్మజెముడు పొదలూ అల్లుకుపోయి వున్నాయి! గుహలోపల వందలాది గబ్బిలాలు నివసిస్తూ వుండేవి" అన్నాడు గోవింద్.

ఆ గుహచుట్టూ అల్లుకొన్న చిట్టడవిని తొలగించడానికి, గబ్బిలాలను పారదోలడానికీ, లోపల ఓ అందమైన హోటల్‌ను తీర్చిదిద్దడానికి గోవింద్ అనేక లక్షల రూపాయలు ఖర్చుపెట్టాడు. అందుకు 7 సంవత్సరాల కాలం నిరీక్షించాడు. గోవింద్ ఆది నుంచీ ఎంతో పట్టుదల గల వ్యక్తి. ఎప్పుడూ కష్టసాధ్యమైన కార్యక్రమాలనే చేపడతాడు. సతారాలో అనేక నూతులను తవ్వించాడు. ఆ నూతులన్నీ అంతకు ముందు కొంతమంది నీటి కోసం ప్రయత్నించి, నీరు లభించక వదులుకున్నవే! అటువంటి నూతుల్లోకి భగీరథ ప్రయత్నం చేసి నీటిని రప్పించాడు గోవింద్.

1987లో అతను కొండ గుహలో హోటల్‌ను రూపొందించాడు. మహారాష్ట్ర వారు ఇష్టపడే పదార్థాలను ఎంతో రుచిగా వండించి, అందించాడతను. అక్కడ అదనంగా లభించే ఆహారం ఆమ్లెట్, బ్రెడ్ మాత్రమే! అతని భార్య అరవై రెండేళ్ళ మీనాక్షీ, 30 సంవత్సరాల కుమారుడు ముకుంద్ ఆ హోటల్ నిర్వహణలో అతనికి తోడ్పడుతూ వుంటారు.



ఒక సంవత్సరం క్రిందట గోవింద్ మరొక గుహను కనుగొన్నాడు. అది అతను ప్రస్తుతం నిర్వహిస్తున్న హోటల్‌కు సమీపంలోనే వుంది. అందులో అతను ఒక ఆర్ట్ గ్యాలరీని ప్రారంభించాడు. ఈమధ్య అనేక ఫాస్ట్‌ఫుడ్స్ రెస్టారెంట్లను నడిపే ఒక ప్రముఖ వ్యక్తి, గోవింద్ హోటల్‌ను చూసి ముగ్ధుడైపోయాడు.

"ఇదొక అద్భుతమైన ప్రదేశం! హోటల్ వ్యాపారంలో అనుభవం లేనప్పటికీ గోవింద్ దీన్ని చక్కగా నిర్వహిస్తున్నాడు! అతను మరింత శ్రద్ధ తీసుకుంటే ఈ హోటల్ ఇంకా ఎంతగానో రాణిస్తుంది" అన్నాడు.

"నా హోటల్‌కు వచ్చే జనాన్ని దోచుకొనే ఉద్దేశ్యం నాకు లేదు! లిక్కర్‌ను ఎంతమాత్రం ప్రవేశపెట్టను! నా హోటల్ వ్యాపారం బాగా సాగుతోంది. నాకీ తృప్తి చాలు!" అంటాడు గోవింద్, సాగర జలాలపై ఓడల్లో పని చేసిన మాజీ ఉద్యోగి సాగరమంత గంభీరంగా!

అనుకున్నది సాధించడానికి ఎంతో కష్టపడి, అందులోనే తానూహించిన అద్భుత ప్రపంచాన్ని సృష్టించి, చరిత్ర సృష్టించిన గోవింద్ ఈ వ్యాపారంలో ఎందరికో ఆదర్శప్రాయుడని చెప్పాలి.

-కొడిమెల శ్రీరామమూర్తి

న్నాడా? పిల్లల్ని కనే యంత్రం అనుకున్నాడా?

రిక్షా అతనితో ఆ స్కూటర్ని ఛేజ్ చేయమన్నాను. ఆ వైపు పిచ్చోడ్ని చూసినట్లు చూశాడు.

''ఇది రిచ్చా బాబూ..నా కాళ్లకు పెట్రోలింజని లేదు'' అన్నాడు.

నిరాశపడిన మాట మాత్రం నిజం. ప్రేమలో ఉన్న బలం ముందు రాకెట్ వేగమైనా బలాదూర్ కదూ.


ఇన్‌కంటాక్స్ ఆఫీసులో గంట గడిపాను. పని కాలేదు. రేపు పదకొండింటికి రమ్మన్నారు. టైం ఒంటిగంట కావస్తోంది. ఆటోలో హోటల్ రూం కెళ్ళాను. భోజనం రూంకే తెప్పించుకున్నాను. వంకాయ వేపుడు...ఈ కూరంటే దివ్యకెంతిష్టమో!

నా బర్త్‌డేనాడు లంచ్ ఇస్తానని దివ్యను మా రూంకి పిలిచాను.

''నీ బర్త్‌డేనాడు నీవు వండటం ఏమిటి? హోటల్‌కెళ్దాం పద'' అంది.

''వద్దు. వెరైటీగా స్వయంపాకం తినిపిస్తా'' అన్నాను.

''నీవెందుకు వండటం–మగమహారాజువి. నీవలాకూచో నేనే వండేస్తాను. పెళ్ళయ్యాక ఎలాగూ తప్పదుకదా.. ఇపుడు శాంపిల్ చూపిస్తాను'' అంది వంటగదిలోకి దారి తీస్తూ.




ఇద్దరం కలిసి లేత వంకాయలు ముక్కలుగా కోసి ఫ్రై చేశాం. తను సాంబారు పెట్టింది. వేడి వేడి అన్నంలో నెయ్యి కలుపుకుని సాంబారుతో వంకాయ ఫ్రై నంచుకుని తింటుంటే...ఓహ్! మరిచిపోలేని అనుభూతి.

''వంకాయ ఫ్రై నీకూ ఇష్టమా'' అంది.

''నీకిష్టం కాబట్టి నాకూ ఇష్టమే'' అన్నాను.

ఆలోచనలు..క్రూరంగా నన్ను నమిలేస్తున్నాయి.

ఆ రోజు నేనెన్నటికీ మరిచిపోలేను. విశ్వాన్ని తన భుజాలమీద మోస్తున్నట్లు క్రుంగిపోతూ వచ్చింది దివ్య. ఆమె కళ్ళనిండా నీళ్ళు. తనకు విజయవాడ సంబంధం కుదిరిందనీ, తనను మరచిపొమ్మనీ చెప్పింది. నేను షాకయ్యాను.

''మా నాన్నగారంటే నాకు ప్రాణమని తెల్సుగా. మొన్ననే ఆయనకు తీవ్రంగా గుండెనొప్పి వచ్చింది. మరోసారి ఎటాక్ వస్తే నాన్నగారు మాకు దక్కరని డాక్టర్లు చెప్పారు. అందుకే మనం కులాంతర వివాహం చేసుకుని వారిని బాధపెట్టటం కంటే వారు చూసిన సంబంధం చేసుకోటానికే నిర్ణయించుకున్నాను. వచ్చే నెల్లోనే పెళ్ళి.''


ఆ తర్వాత దివ్య నాకు కన్పించలేదు. ఆమె భర్త పేరేమిటో–ఏం చేస్తాడో–ఎక్కడ ఉంటారో నాకు తెలియదు. దివ్య చెప్తానన్నా నేనే వద్దన్నాను. ఇపుడు పశ్చాత్తాప పడ్తున్నాను.

సాయంత్రం ప్రకాశం బ్యారేజ్ కెళ్ళాను. క్రిష్ణా నదీజలాలు మధురమైన జ్ఞాపకాల దొంతరల్లా ప్రవహిస్తున్నాయి. చల్లటిగాలి శరీరాన్ని తాకి ఏ దూర తీరాలకో లాక్కెళ్ళిపోతోంది.

జంటలు జంటలుగా వ్యాహ్యాళికొస్తున్నారు. దివ్య కూడా ఇలానే తన భర్తతో కలసి వస్తుందేమో..కన్పించిన ప్రతి స్త్రీని పరిశీలనగా చూస్తూ బ్రిడ్జి ఈ చివరినుంచి ఆ చివరిదాకా నడిచాను.

గాంధీకొండ రంగురంగుల దీప్తాల్తో శోభాయమానంగా ఉంది. నవరాత్రులు ప్రారంభమైనందువల్లనుకుంటా..దుర్గ గుడి దివ్యంగా వెలుగుతోంది.

# పువ్వులు మీ గురించి చెప్పేస్తాయి



మీకు ఇష్టమైన పూవు మీ మనస్తత్వాన్ని చెప్పేస్తుంది. మీరు మోడరనా, లేక సంప్రదాయంపై మక్కువ వున్నవారా? లేక రెండింటి కలగలపా? అనేది మీరు ఇష్టపడే పువ్వును బట్టి చెప్పేయవచ్చు.

**గులాబీ:**



గులాబీ పువ్వును ఇష్టపడేవారు పూర్తిగా రొమాంటిక్ అయినా సంప్రదాయంపై గౌరవం వున్నవారు. వీరిలో ఆధునిక భావాలు తక్కువ. ధరించే బట్టలు దగ్గరి నుంచి జీవిత విధానం వరకూ పూర్తిగా వారి ముందు తరం వారి అడుగుజాడల్లో నడుస్తారు. వీరిలో అసూయ కొంచెం ఎక్కువ ఉంటుంది. ఈ కారణం వల్ల వీరితో అనుబంధం కొనసాగించడం కష్టమే. అందువల్లే తరచూ వీరి స్నేహితులు మారిపోతూ వుంటారు.


**మల్లెపువ్వు:**

గాలితో మనల్ని తాకే పుష్ప సౌరభాలలో ఏ పూవు సువాసనేదో ఎలా గుర్తించలేమో మల్లెపూవును ఇష్టపడేవారి మనసయినా అంతే. వారి మనసులో ఏముందో తెలుసుకోవడం ఎవరివల్లా కాదు. వీరి ఇష్టాలు, అభిరుచుల విషయంలో కూడా బయటపడరు. అదే ప్రేమ విషయానికొస్తే వీరిని మించిన ప్రేమికులు మరొకరు లేరని చెప్పవచ్చు.

**లావెండర్:**

ఈ పూలను ఇష్టపడే వారిలో అద్భుతమైన శక్తి ఉంటుంది. ఇది మానసికం, శారీరకం రెంటికీ వర్తిస్తుంది. ఒక్క క్షణం కూడా వృధా చేయకుండా వీరు కష్టపడి పని చేస్తారు. ఆపోజిట్ సెక్స్‌తో ఇట్టే స్నేహం చేయగల సమర్థులు. ఇది అమ్మాయిలు అబ్బాయిలు ఇద్దరికీ వర్తిస్తుంది.

–కామాక్షి




క్రితం సంవత్సరం దసరా రోజుల్లో తెప్పోత్సవం టీవీలో చూపిస్తే వళ్ళంతా కళ్ళు చేసుకుని స్క్రీన్పైని ప్రతి అణువునీ వెదిగినట్లు గుర్తు- దివ్య కన్పిస్తుందేమోనని.

రాత్రి తొమ్మిది వరకూ ఆ ప్రదేశమంతా రోడ్ రోమియోలా తిరిగాను. నిరాశపడి రూంకెళ్ళి పడుకునేప్పుడు అయిడియా వచ్చింది టెలిఫోన్ డైరెక్టరీలో పేరుందేమోనని. ఫోన్ దివ్య పేరుతో ఉండాలని ఏముంది. అయినా ఆశ- దివ్య పేరుతో మూడు నెంబర్లున్నాయి.

మొదటి నెంబరుకి ఫోన్ చేశాను. ఎవరిదో మగ గొంతు కర్కశంగా విన్పించింది. ''దివ్య ఉందాండీ'' అన్నాను వీలైనంత మృదువుగా.

''నువ్వెవరు'' అందా గొంతు.

''నేను వాళ్ళ పిన్ని కొడుకునండీ'' అన్నాను.

''నీ పిన్ని కొడుకట. నాకు తెలియని పిన్ని నీకెక్కడిది? ఎన్నాళ్ళనించి సాగుతుందీ వ్యవహారం?'' అతను పెద్దగా అరుస్తున్నాడు. సన్నగా ఆడమనిషి ఏడుపు విన్పిస్తోంది. ''అతనెవడో నాకు తెలియదండీ-సత్యప్రమాణంగా'' అంటోందామె వెక్కిళ్ళమధ్య.

ఫోన్ పెట్టేశాను. ఆమె దివ్య అయి ఉండదు. నా దివ్య అంత బేలగా ఉండదు. ఎవరో అభం శుభం తెలీని ఆడదానికి నావల్ల అపకారం జరిగినందుకు బాధనిపించింది. మరలా ఫోన్చేసి చెప్పాలనుకున్నాను. దానివల్ల అనుమానం బలపడటం తప్ప ప్రయోజనం ఉండదని తెల్సి-రెండో నంబర్ నొక్కాను.

ఈసారి ఆడగొంతు ''హలో'' అంది.

''నేను దివ్యగారితో మాట్లాడాలండీ'' అన్నాను.

''నేను దివ్యను'' అందామె.

గొంతు దివ్యది కాదు. అందులో శ్రావ్యత లేదు.

''నాకు హైద్రాబాద్లో యం.ఏ చదివిన దివ్య కావాలి''

''సారీ...నేను కాదు'' ఫోన్ పెట్టేసిందామె.

ఇక ఉన్నది ఒకే ఒక నంబరు. భయపడుతూ, ఆశపడుతూ నెంబర్ డయల్ చేశాను.

''హలో'' అంది ఓ ఆడగొంతు-కోయిల కూ అన్నట్లు...

దివ్య గొంతే-ఎంత హాయిగా వుందీ- యుగయుగాలుగా ఎదురుచూసి పొందిన దివ్యవరంలా...

''దివ్యా...నేను'' అన్నాను పట్టలేనంత సంతోషంగా.

''నేనంటే...'' కిలకిలా నవ్వు-వీణ తంత్రి మీటినట్లు...

''ప్రసాద్ని...మర్చిపోయావా'' అన్నాను దిగులుగా.

''ప్రసాదా...ఏ ప్రసాదు...కాలేజీ స్టూడెంట్ ప్రసాదువా...బట్టలకొట్టు ప్రసాదువా...బ్యాంకు ఉద్యోగి ప్రసాదువా...కోటిలింగాల్లో బోడిలింగం...ఏమిటీ ఫోను చేశావు? తేడు కావాలా?'' మరలా కిలకిలా నవ్వింది.

ఠక్కున ఫోన్ పెట్టేశాను.

★ ★ ★

ఉదయం పదింటికి ఓ అయిడియా వచ్చింది. దివ్యకు టీచింగ్ అంటే చాలా ఇష్టం. ఇంగ్లీషు లిటరేచర్లో ఫస్టుక్లాస్ తెచ్చుకున్న దివ్య ఖాళీగా వుండదు. ఏదో ఓ కాలేజీలో ఉద్యోగం చేస్తూ వుంటుంది.మొదట గవర్నమెంట్ కాలేజీలకు ఫోన్ చేశాను. దివ్య పేరుతో ఎవ్వరూ లేరు.

తర్వాత ప్రైవేట్ కాలేజీలకు ఫోన్ చేశాను. ఓ కాలేజీలో దివ్య అనే లెక్చరర్ వుందిట. అది వినగానే అంతులేని ఉత్సాహం- ఇప్పటికిప్పుడు రెక్కలు తగిలించుకుని ఆ కాలేజీకి ఎగిరిపోవాలని. ఎందుకయినా మంచిదని, ముందు జాగ్రత్తగా ''ఇంగ్లీషు లెక్చరరే కదండీ'' అన్నాను.

''కాదు. బాటనీ లెక్చరర్'' అని విన్పించింది.

ఇక లాభం లేదని ఆఫీసుకు బయల్దేరాను. అప్పటికే టైం పదకొండయింది. నా ట్రెయిన్ రిజర్వేషన్ రేపటికుంది. బోల్డంత టైం-పోస్టాఫీసులన్నీ తిరిగి పోస్ట్మేన్లను పట్టుకుంటే చాలు...అడ్రస్ ఇట్టే తెలిసిపోతుంది.

ఇన్కంటాక్స్ ఆఫీసులో పని అరగంటలోనే పూర్తయింది. టైం పన్నెండు-మెట్లు దిగి వస్తుంటే...''హాయ్! బావున్నావా'' అని వినిపించింది.

పరిశీలనగా చూశాను. పద్మప్రియ-యం.ఏ.లో క్లాస్మేట్.

''హాయ్ పద్మా! ఇక్కడేం చేస్తున్నావ్'' అన్నాను సంతోషంగా.

''ఆ ప్రశ్న అడగాల్సింది నేను. మా ఆఫీసుకొచ్చి నన్నే దబాయిస్తున్నావే'' కళ్ళు చక్రాల్లా తిప్పుతూ అల్లరిగా అంది.

''ఇన్కంటాక్స్ ఆఫీసులో పద్మావన్నమాట. హతవిధీ! మనుషుల్ని నీ మాటలతో భయభ్రాంతుల్ని చేస్తుంటావే'' అన్నాను.

''మిగతావాళ్ళ సంగతటుంచు. మొదట మా బాస్కి నేనంటే సింహం స్వప్నం''

''అదేంటి?''

''అదే-సింహస్వప్నానికి స్త్రీలింగం'' అం ది తమాషాగా నవ్వుతూ.

''పద-క్యాంటీన్కెళ్లి మాట్లాడుకుం దాం'' అంటూ నా చేయి చనువుగా పట్టుకుని లాక్కెళ్లింది.

నేనొచ్చిన పనేమిటో కనుక్కుని, సడన్గా ''దివ్య ఇక్కడే వుంది తెలుసా'' అంది. నా గుండె లయ తప్పింది.

''వారం క్రితమే షాపింగ్ చేస్తూ కన్పించింది. అడ్రస్ ఇచ్చి ఇంటికి రమ్మంది.''

''అడ్రస్ నీదగ్గరుందా? ప్లీజ్ పద్మా! రెండ్రోజుల్నుంచీ నరకయాతన అనుభవిస్తున్నాను. దివ్యను ఒక్కసారి చూడాలని వుంది. అడ్రస్ చెప్పు త్వరగా'' ఆపుకోలేంత ఉద్వేగం నాలో.

''చెప్పటానికి నేనేం బట్టీపట్టలేదు మహాశయా! ఇంట్లో వుంది. డైరీలో రాసిపెట్టుకున్నాను. రేపుదయం రా- ఇస్తాను. అంతదాకా ఆగలేననుకుంటే సాయంత్రం అయిదింటికి రా. మా ఇంటికెళ్దాం. ఆ విధంగా మా బుడుద్దాయిని నీకు పరిచయం చేస్తాను'' అంది.

''బుడుద్దాయి ఎవరూ?''

''ఇంకెవరూ-నా మొగుడే. ముద్దుగా అలా పిలుస్తాన్లే'' అంది.

''సరే-సాయంత్రం అయిదింటికి తప్పకుండా వస్తాను'' చాలా హుషారుగా ఆ ఆఫీస్ నుండి బైటపడ్డాను. వెదకబోయిన తీగ కాలికి చుట్టుకోవటం అంటే ఇదే.

దివ్య కోసంగిఫ్ట్ కొందామని షాప్స్ అన్నీ తిరిగాను. ఒక్కటీ నచ్చలేదు. దివ్యకు బహుమతిగా ఇవ్వటానికి అర్హమైనదేదీ విజయవాడలో వున్నట్లు లేదు.సాయంత్రం నాల్గింటినుంచే అనంతమైన టెన్షన్! ఆరాటం...భయం...వ్యాకులత...

ఒకచోట స్థిమితంగా కూచోలేకుండా వున్నాను. ఏవేవో ఆలోచనలు...మెదడుని అల్లుకుంటున్న విషసర్పాల్లా. అంతుచిక్కని అగాథంలో అనంతమైన చీకటిలా...చుట్టుకుంటున్న ప్రశ్నలు.

నాలుగు నలభైకి రూం ఖాళీచేసి బస్టాండుకు ఆటో మాట్లాడుకున్నాను. అయిదింటికి బయల్దేరే బస్లో ఎక్కి కూచున్నాక- మనసు కుదుటపడింది. బస్ హైద్రాబాద్ దిశగా వేగంగా వెళ్తోంది.

నా పిచ్చిగానీ...దివ్యను విజయవాడలో వెదకటం ఏమిటి? దివ్య నాతోనే వుంది. దివ్య నాలోనే వుంది.

★

వయసుతోపాటు మీ యవ్వనాన్ని సడలి పోనివ్వకండి.
జిన్సెంగ్ కలసినందున పాంథర్ 69 క్యాప్సూల్కు సాటి మరొకటిరాదు
పాంథర్ 69 క్యాప్సూల్ తో
ఉల్లాసం, ఉత్తేజం, ఉత్సాహం మీ సొంతం
సంపూర్ణ దాంపత్య సుఖానికి
ఇవి ప్రతి మందుల షాపులో లభిస్తున్నాయి.